Machilipatnam
vani sweets
# వాణి స్వీట్స్
మచిలీపట్నం
నాణ్యత... నమ్మకంలో... నెంబర్ 1
నోరూరించే స్వీట్స్... వినాయక చవితి... దసరా... దీపావళి... సంక్రాంతి...
క్రిస్మస్... ఇలా అన్ని పండుగలకు స్పెషల్ స్వీట్స్... ఫ్రెష్‌గా లభించును



బందరు లడ్డు... హల్వా...
ఎన్నెన్నో రకాల స్వీట్స్‌కు ఫేమస్
ఫోర్ట్‌రోడ్ | బలరామునిపేట, మచిలీపట్నం.



# కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సంపుటి : 7 సంచిక : 204
పేజీలు : 6 వెల రూ.4/-
Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
శుక్రవారం 22 డిసెంబరు 2023






# జననేతకు జన్మదిన శుభాకాంక్షలు

ప్రజానేత... మాజీ మంత్రివర్యులు...
మచిలీపట్నం శాసన సభ్యులు ...
గా॥ శ్రీ పేర్ని వెంకట్రామయ్య (నాని) గారికి

## జన్మదిన శుభాకాంక్షలు

**పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వరరావు**
చైర్మన్ :
మచిలీపట్నం అర్బన్ బ్యాంక్

**మద్దుల గిరీష్ కుమార్**
అధ్యక్షులు :
కృష్ణా జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్

**తుమ్మలపల్లి జగన్నాధం**
కో ఆప్షన్ సభ్యులు

**వేముల కృష్ణ**
రాష్ట్ర కార్యదర్శి : వైసీపీ యూత్ విభాగం
జిల్లా అధ్యక్షులు : ఆర్యవైశ్య యువజన సంఘం - మచిలీపట్నం

**వెచ్చా మల్లిఖార్జున గుప్తా**
రాష్ట్ర కార్యదర్శి : వైసీపీ వాణిజ్య విభాగం
శ్రీరామ్ చిట్స్ డెవలప్‌మెంట్ ఆఫీసర్

**మాటూరి స్టీల్ & సిమెంట్**
మాటూరి పూర్ణచంద్రరావు & సన్స్

**దేసు సుబ్రహ్మణ్యేశ్వరరావు**
మాజీ చైర్మన్ :
శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానం

**యర్రా శ్రీనివాసరావు**
గోస్వామి జ్యూయలర్స్

**కొప్పర్తి రవిశంకర్**
B.Com.L.L.B.
కార్యదర్శి : శ్రీ లక్ష్మీ నృసింహ సోమయాజి వైశ్య సమాజం
కొప్పర్తి ఆంజనేయులు జ్యూయలరీ షాప్

**శ్రీ కన్యకా పరమేశ్వరి రైస్ మిల్ కాంట్రాక్టర్స్ కంపెనీ**
**మెహర్ బాబా & బాయిల్డ్ రైస్ మిల్**
**ఆద్య మెహర్ రైస్ మిల్**
మచిలీపట్నం

**యండూరి సురేష్**
వాసవి క్లబ్ ఐపిసి, మచిలీపట్నం

**ఆకుల నాగ చక్రధర శ్రీనివాస్**
వైసీపీ నాయకులు

**శ్రీ లక్ష్మీ జనరల్ స్టోర్స్**
క్లాత్ మర్చంట్స్


అదే బంధం...
రూపం సరికొత్తగా... మీ



సామాస్
అందం • ఆనందం
ఫ్యామిలీ షాపింగ్ మాల్
మచిలీపట్నం మెయిన్ రోడ్, ఫోన్ : 08672 - 223778

# రాష్ట్రానికి మంచి జరగాలని ప్రార్ధనలు చేయండి

- తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు
- వేడుకల్లో పాల్గొన్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, పార్టీ సీనియర్ నేతలు,టీడీపీ క్రిస్టియన్ విభాగ నేతలు
- కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు నాయుడు
- ప్రస్తుత ప్రభుత్వం క్రైస్తవ సంఘాలను, సంస్థలను ఇబ్బంది పెడుతుందన్న పలువురు మత పెద్దలు
- మళ్లీ రాష్ట్రానికి మంచి జరిగేలా చంద్రబాబును దేవుడు అనుగ్రహిస్తారని దీవెనలు





**విజయవాడ ,కలంకౌంటర్ :** తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. సెమీ క్రిస్మస్ వేడుకల్లో చంద్రబాబు మాట్లాడుతూ మానవ ప్రయత్నానికి దేవుని అశీస్సులు కావాలి. అప్పుడే సంకల్పం నెరవేరుతుంది. ఈ రోజు పవిత్రమైన మేరీమాత దేవాలయానికి వెళ్లడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. సమస్త మానవాళి రక్షణ కోసం దేవుడు ఏసు మానవ రూపంలో వచ్చారు. ప్రభుత్వం తరుపున సెమీ క్రిస్మస్ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించే విధానాన్ని ఉమ్మడి రాష్ట్రంలో నేను మొదలు పెట్టాను. నేను సిఎంగా ఉన్న సమయంలో మొదటి సారి సెమీ క్రిస్మస్ విధానాన్ని తీసుకువచ్చాను.నేను ఈ రోజు మేరీమాత దేవాలయంలో బైబిల్ చదివాను. ఏ వ్యాఖ్య చూసినా సమాజ హితం కోసమే బోధనలు ఉన్నాయి. శత్రువును కూడా ప్రేమించాలి అని బైబిల్ చెపుతోంది. కానీ మిత్రుడిని కూడా శత్రువుగా చూసే పరిస్థితి నేడు ఉంది. క్రిస్టియానిటీకి అంటేనే సేవ. స్కూళ్లు, కాలేజీలు, ఆసుపత్రులు పెట్టి క్రిస్టియన్ మిషనరీలు సేవ చేస్తున్నాయి. గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కాలేజ్ లో అన్న ఎన్టీఆర్ చదువుకున్నారు. ప్రభుత్వాలు చేయలేని పనులు ఎయిడెడ్ పనులు సంస్థలు చేశాయి. ఎయిడెడ్ సంస్థలకు గత ప్రభుత్వాలు గ్రాంట్ ఇచ్చి ప్రోత్సహించాయి. కానీ నేడు ఆ ఆస్తులుకొట్టేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఏడు లక్షల కోట్ల ఎయిడెడ్ ఆస్తుల కోసం కొట్టేసేందుకు ప్రయత్నాలు చేశారు. ఇది తప్పు అని చెపితే వారిపై కేసులు పెడుతున్నారు. గుంటూరు నగరం అనగానే శంకర్ విలాస్ హోటల్ గుర్తు వస్తుంది. రంగనాయకమ్మ అనే ఆమె ఆ హోటల్ పెట్టింది. ఆమె ఎల్ జి పాలిమర్స్ ప్రమాదంపై చిన్న ట్వీట్ పెట్టింది. తన అభిప్రాయం చెప్పినందుకు వృద్ధురాలు అయిన ఆమెపై కేసు పెట్టారు. ఆమెను బెదిరించారు. అనేక తప్పుడు కేసులు పెట్టి హోటల్ మూయించారు. దీంతో ఆమె వేరే బిజినెస్ మొదలు పెడితే దాన్ని కూడా అడ్డుకున్నారు. దీంతో ఆమె ఇక్కడ బతకలేం అని హైదరాబాద్ వెళ్లిపోయింది. ఇలాంటి ఘటనలు చూసినప్పుడు బాధ కలుగుతుంది. ప్రజలంతా వీటి గురించి ఆలోచించాలి. సెమీ క్రిస్మస్ లాంటి కార్యక్రమం చేసుకోవడమే కాదు. ఇలాంటి అంశాల గురించి మనం మాట్లాడాలి. ఖండించాలి. పార్టీలు దేవాలయంలా భావించే పార్టీ కార్యాలయం మీద దాడి చేశారు. దీనిపై కేసు పెడితే కనీసం స్పందించలేదు. రాష్ట్రంలో గంజాయి విపరీతంగా ఉందని ప్రశ్నించినందుకు వచ్చి టీడీపీ పార్టీ ఆఫీస్ పై దాడి చేశారన్నారు. రాజకీయ పార్టీలపైనే ఇలాంటి దాడులు చేస్తే ప్రజా సమస్యలపై ఎవరు మాట్లాడుతారు. రాష్ట్రంలో వ్యవస్థలు అన్నీ భ్రష్టు పట్టాయి. రోడ్లు ఎలా ఉన్నాయో మనం చూస్తూనే ఉన్నాం. సమాజ హితం కోసం పనిచేయమని ఏసుప్రభువు కూడా చెప్పారు. ఎన్నికలకు ఇంకా 100 రోజులు మాత్రమే ఉంది. ప్రజలు అంతా ఆలోచించాలి. మనం గళం ఎత్తకపోతే శంకర్ విలాస్ రంగనాయకమ్మ లా అయిపోతాం. రంగానాయకమ్మ అని పేరు ఉన్నందుకు ఆమె పేరు లో కూడా కులం చూశారు. నేను ఎప్పుడూ కులం, మతం అనేది చూడలేదన్నారు. హైదరాబాద్ లో ఐటీని అభివృద్ధి చేస్తే ఒక్క కులమే అభివృద్ధి చెందిందా? నేను ఒక్క కులం కోసం అభివృద్ధి చేశానా? హైదరాబాద్ లో నేను మొదలు పెట్టిన అభివృద్ధిని నాటి వైఎస్ఆర్ నుంచి నేటి రేవంత్ వరకు కొనసాగించారు. కానీ మన ఎపిలో మాత్రం అమరావతిని నాశనం చేశారు. మూడు రాజధానులు అంటూ విధ్వంసం చేశారు. గుంటూరు చర్చికి నేను పది కోట్లు ఇస్తే దాన్ని పూర్తి చెయ్యలేదు. కానీ విశాఖలో 500 కోట్లతో ప్యాలెస్ కట్టి నేను పేదల బిడ్డను అంటున్నాడు. అన్నీ చేసి పైన దేవుడు ఉన్నాడు. కింద నేను ఉన్నాను. మీ బిడ్డను అంటున్నాడు. ఎవరూ దేశంలో, లోకంలో శాశ్వతంగా ఉండరు. కానీ సమాజం శాశ్వతం. సమాజం కోసం పనిచేయాలి.క్రైస్తవులు జెరూసలేంకు వెళ్లేందుకు రూ. 50 వేల ఆర్థిక సాయం చేసిన ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వం. గుంటూరులో రెండు ఎకరాల్లో క్రిస్టియన్ భవనం నిర్మాణానికి రూ. 10 కోట్లు ఇచ్చాం. మరో 6 కోట్లు కూడా కేటాయించాం. విజయవాడ చర్చికి 1.5 కోట్లు ఇచ్చాం.శ్మశాన వాటికలకు భూమి కావాలి అంటే ప్రత్యేక భూసేకరణ కార్యక్రమం చేపట్టాం. క్రిస్మస్ రోజు పేదలు కూడా పండుగ చేసుకోవాలి అని క్రిస్మస్ కానుకలు ఇచ్చాం. చర్చ్ ల నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సాయం చేశాం. దేశంలో పేదరికం లేని సమాజం చూడాలనేది నా ఆకాంక్ష. దాని కోసమే నేను పనిచేస్తాం. దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాము. గతంలో టీడీపీ హయాంలో తీసుకువచ్చిన ఈ విధానాన్ని కొనసాగించాలి.జెరూసలేం వెళ్లే వారికి 50 శాతం ఖర్చు ప్రభుత్వాలు భరించాలి అని కోరుతున్నారు. దీన్ని అధికారంలోకి వచ్చాక పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం. రాష్ట్రానికి మంచి జరగాలని చర్చిల్లో ప్రార్ధనలు చేయాలని కోరారు.

## బాపట్ల జిల్లా అధ్యక్షుడు గా తూనుగుంట్ల శ్రీనివాసరావు



**పిట్టలవాని పాలెం( బాపట్ల జిల్లా ),కలంకౌంటర్ :** బాపట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గా తూనుగుంట్ల శ్రీనివాసరావు కు నియామకపత్రం అందించిన మాజీ రాజ్యసభ సభ్యుడు టి జీ వెంకటేష్, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు. జిల్లా భవనం ఏర్పాటు చేస్తా.. బాపట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘానికి భవనం ఏర్పాటుకు కృషి చేస్తానని జిల్లా అధ్యక్షుడు తూనుగుంట్ల శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా లో ఆర్యవైశ్యుల కు అందుబాటులో ఉంటూ, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఆర్యవైశ్య పేద విద్యార్థుల విద్య, వైద్యం కోసం ఎలా సాయం చేయాలో సంఘంలో చర్చించి ముందుకు వెళ్తామన్నారు. తనకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ, జయంతి వెంకటేశ్వర్లు కు కృతజ్ఞతలు తెలిపారు.

## సి సి కెమెరా లు ఏర్పాటు పరిశీలించిన డి ఎస్పీ



**గుడివాడ,కలంకౌంటర్ :** టూ టౌన్ పట్టణ పరిధిలో గల ఆర్టీసీ బస్టాండ్ వద్ద పోలీస్ అవుట్ పోస్ట్ నందు ఏడు(07) సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ఆర్టీసీ డిపో యాజమాన్యాన్ని అలాగే ట్రాఫిక్ పోలీసు వారిని గుడివాడ టూ టౌన్ సిఐ ని అభినందించిన డిఎస్పీ పి .శ్రీకాంత్. నిత్యం రద్దీగా ఉండే గుడివాడ బస్టాండ్ నందు చోరీలు, దొంగతనాలు ఇతరత్రా అసాంఘిక కార్యకలాపాలకు అరికట్టేందుకు టూ టౌన్ పోలీస్, ఆర్టీసీ డిపో యాజమాన్యం కలిసి ఏడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ డిఎస్పి శ్రీకాంత్ ,గుడివాడ టూ టౌన్ సిఐ తులసిదర్, గుడివాడ పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్ రావు, అలాగే అసిస్టెంట్ ఆర్టీసీ మేనేజర్, అలాగే కంట్రోలర్ కొండలరావు పాల్గొన్నారు.

## గుణదల మేరీమాత సన్నిధిలో చంద్రబాబు



**విజయవాడ,కలంకౌంటర్ :** గుణదల మేరీమాత సన్నిధిలో గురువారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , భువనేశ్వరి ప్రార్ధనలు నిర్వహించారు.

## న్యాయవాదుల దీక్ష కు బాబా ప్రసాద్ సంఘీభావం




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ప్రజా వ్యతిరేక చట్టాన్ని నిరసిస్తూ మచిలీపట్నంలో జిల్లా కోర్టు ప్రధాన గేటు ముందు న్యాయవాదులు రెండవ రోజు చేస్తున్న దీక్షకు మాజీ మున్సిపల్ చైర్మన్, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ సంఘీభావం తెలిపారు. కోర్టు సముదాయం వద్ద న్యాయవాదుల సంఘం ఆద్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ తో పాటుగా తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం రూరల్ పార్టీ అధ్యక్షుడు, కుంచే దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. జగన్ సర్కారు తీసుకువస్తున్న భూహక్కు చట్టం కారణంగా ప్రజల ఆస్థులకు భద్రత కరువౌతుందని మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల స్థిరాస్థి హక్కును హరించేలా సిఎం జగన్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన చీకటి జీవోను వెనక్కి తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

## సి ఎం జగన్ జన్మదిన వేడుకలు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్ లో సి ఎం జగన్ జన్మదిన వేడుకల్లో మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ తో పాటు పేర్ని కిట్టు, డిప్యూటీ మేయర్ లు, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ప్రజా వ్యతిరేక చట్టం వల్ల అందరికీ అన్యాయమే

- బార్ అసోసియేషన్ దీక్షలు





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కేవలం ఆంధ్రప్రదేశ్ లోనే ఏకపక్షంగా ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ టైటిలింగ్ యాక్ట్ వలన ప్రజలకి తీరని నష్టం ఏర్పడుతుందని మచిలీపట్నం బార్ అసోసియేషన్ న్యాయవాదులు పేర్కొన్నారు .మచిలీపట్నం బార్ అసోసియేషన్ నిర్వహిస్తున్న నిరసన దీక్షలో మూడో రోజు గురువారం అనేక మంది మహిళా న్యాయవాదులు నిరాహార దీక్ష శిబిరంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తుంగల హరిబాబు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా జిల్లా వ్యాప్తంగా అన్ని బార్ అసోసియేషన్లు ఈ చట్టాన్ని రీ కాల్ చేయాలని ఏకగ్రీవంగా డిమాండ్ చేస్తున్నట్లు తెలియజేశారు.జిల్లాలోని ఎమ్మెల్యేలు ఎంపీలు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి ఈ సమస్య తీవ్రతను తీసుకువెళ్లాలని తక్షణమే చట్టాన్ని రీకాల్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ ప్రభుత్వ న్యాయవాది అజమతున్నిస మాట్లాడుతూ ఈ నూతన చట్టం వల్ల పేద మధ్యతరగతి నిరక్షరాశులు చట్టం తెలియని ప్రజలు తీవ్రంగా నష్టపోతారని అన్నారు.ఈ చట్టంలో సెక్షన్ 38 ద్వారా సివిల్ కోర్టుపరిధిని తప్పించడం భారత రాజ్యాంగం ఉల్లంఘనని అన్నారు . మహిళా న్యాయవాది రమాదేవి మాట్లాడుతూ ఈ చట్ట ప్రకారం అన్యాయం జరిగిన వ్యక్తి సివిల్ కోర్టుకి కాకుండా నేరుగా హైకోర్టుకు వెళ్లాలని నిర్దేశించారని దాని ద్వారా కక్షిదారులకు ఎంతో ఆర్థికపరమైన ఆర్థికపరమైన నష్టం కలుగుతుందని అన్నారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేకమైన చీకటి చట్టాలకు స్థానం లేదని రాష్ట్ర హైకోర్టు చట్టాన్ని రద్దు చేయకముందే ప్రభుత్వ స్వచ్ఛందంగా చట్టాన్ని రీకాల్ చేయాలని డిమాండ్ చేశారు న్యాయవాదులు ఉద్యమం ప్రజల కోసం చేస్తున్న ఉద్యమం అని కార్యదర్శి కొట్టే రఘురాం అన్నారు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కోర్టులలో కేసులు విచారణ పూర్తిగా స్తంభించబోతుందని ప్రజలకు ఇబ్బందులు పెరుగుతాయని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పి. దేవేంద్ర కుమార్ అన్నారు .బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మండల దుర్గాప్రసాద్, రావి వెంకట్రావు పుప్పాల ప్రసాదు, సి.డి.ఎన్ ప్రసాదు, ఏ .సత్యనారాయణ కమ్మిలి విజయకుమార్, డి. పోతురాజు, పుప్పాల వెంకటరావు సిద్ధినేని సాయిబాబు,జి.వి.ఎల్ నరసింహారావు, గరిమెళ్ళ ప్రభాకర్ రావు తదితరులు పాల్గొని ఉద్యమానికి మద్దతు పలికారు. గురువారం జరిగిన మహిళ న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలశిబిరంలో మాజీ ప్రభుత్వ న్యాయవాది అజ్మతున్నిస, కృపామని, జగతి, చిత్ర లావణ్య, సర్వ లలిత కుమారి, వేమూరి మనీ, జి. రమాదేవి, క్రాంతి, పద్మావతి శరణ్య, లావణ్య ,భార్గవి, రెహనా ,శంషాద్, గోవర్ధన, కృపారాణి, గ్రీష్మ ,సరస్వతి, రోజా ,సీతామహాలక్ష్మి నిరాహారదీక్షలో పాల్గొన్నారు. మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ తెలుగుదేశం పార్టీ నాయకులు కుంచే నాని కృష్ణాజిల్లా డాక్యుమెంట్స్ రైటర్స్ సంఘ అధ్యక్షులు వాడపల్లి బాలాజీ, భారతీయ జనతా పార్టీ నాయకులు బోర్ర రాధాకృష్ణ న్యాయవాదుల శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలియజేశారు.

## కందుకూరు సబ్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన విద్యాధరి



**కందుకూరు, కలంకౌంటర్ :** కందుకూరు సబ్ కలెక్టర్ గా గొబ్బిళ్ళ విద్యాధరి గురువారం బాధ్యతలు చేపట్టారు. రెండు రోజుల క్రితం ప్రభుత్వం జారీ చేసి బదిలీ ఉత్తర్వుల నేపథ్యంలో సబ్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న శోభికను బదిలీ చేసి ఆమె స్థానంలో గొబ్బిళ్ళ విద్యాధరిని నియమించారు. అన్నమయ్య జిల్లా నందలూరు మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన విద్యాధరి ఐఏఎస్ ట్రైనింగ్ పూర్తయిన వెంటనే ఆమెను కందుకూరు సబ్ కలెక్టర్ గా ప్రభుత్వం నియమించింది.

## శబాస్ సత్య యువగళం ముగింపు సభ విజయవంతం పై టిడిపి నేతల కితాబు



**కొండపి, కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సభ విజయవంతం కావడం లో ప్రధాన భూమిక పోషించిన మాజీ మంత్రి స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు మనవడు దామచర్ల సత్యనారాయణ అలియాస్ సత్య. తాతకు తగ్గ మనవడు, తాత పేరును చిరస్థాయిగా నిలిపే మనవడు దామచర్ల సత్య అనడంలో సందేహం లేదు. దశాబ్దము కాలం నుండి తెలుగుదేశం పార్టీలో ఉంటూ తనదైన శైలిలో కొండేపి నియోజకవర్గ శాసనసభ్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని గెలిపించడంలో ఆయన చేస్తున్న కృషి ఎనలేనిది. కేవలం కొండేపి నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్రస్థాయి తెలుగుదేశం పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్న దామచర్ల సత్య ను తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం ఉత్తరాంధ్ర జిల్లాలకు కోఆర్డినేటర్ గా నియమించింది. ఒకపక్క కొండేపి నియోజకవర్గాన్ని చూసుకుంటూ, మరొక పక్క విశాఖపట్నంలోనే ఉంటూ ఉత్తరాంధ్ర జిల్లాలను సమన్వయం చేసుకుంటూ ఉన్నారు. యువగళం పాదయాత్ర ముగింపు సభ విజయవంతం కోసం దగ్గరుండి నీతోనే ఏర్పాట్లను పర్యవేక్షించారు. గతంలో ఒంగోలులో మహానాడు నిర్వహించినప్పుడు కూడా మహానాడు విజయవంతం కి కృషి చేశాడు. ఇప్పుడు నవశకం సభ విజయవంతం కావడానికి తన వంతు కృషి చేసి తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం చేత శభాష్ అనిపించుకున్నాడు యువ నాయకుడు దామచర్ల సత్య.

## అనుష్క శెట్టి, నవీన్ పొలిశెట్టి జంటగా నటించిన మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ చుడండి..

- విలువైనబహుమతులుగెల్చుకోండి, ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు మీ జీ తెలుగులో!

**ఒంగోలు,కలంకౌంటర్ :** వారం వారం సరికొత్త సినిమాలను అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరో బ్లాక్బస్టర్ సినిమాతో ప్రేక్షకులను అలరించేందకు సిద్ధమైంది. కామెడీ అండ్ ఎమోషనల్ డ్రామాగా ప్రేక్షకులను మెప్పించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందించనుంది. టాలీవుడ్ స్వీటీ అనుష్క శెట్టి, టాలెంటెడ్ హీరోనవీన్ పొలిశెట్టి నటించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి డిసెంబర్ 24, ఆదివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో! మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి కథ లండన్ కు చెందిన మాస్టర్ చెఫ్ అయి న అన్విత రవళి శెట్టి (అనుష్క శెట్టి పాత్ర) జీవితం చుట్టూ తిరుగు తుంది. పెళ్లి కాకుండానే తల్లి కావాలని నిశ్చయించుకుని, స్టాండప్ కమెడియన్ సిద్ధు పొలిశెట్టి (నవీన్ పోలిశెట్టి)ని తన బిడ్డకు తండ్రిగా ఎంచుకుంటుంది. అన్విత ఉద్దేశం తెలియని సిద్ధూ ఆమెతో ప్రేమలో పడతాడు. ఆమె ఉద్దేశాల గురించి తెలుసుకుని షాక్ అవుతాడు. సిద్ధూ అన్విత నిర్ణయానికి అంగీకరిస్తాడా? అన్విత ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణమేమిటి?




అనే ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే. అన్విత ప్రయాణం తప్పకుండా అందరి హృదయాలను హత్తుకుంటుంది. అనుష్క శెట్టి, నవీన్ పొలిశెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో మురళీశర్మ, అభినవ్ గోమఠం, నాజర్, సోనియా దీప్తి, జయ సుధ, తులసి, మహేష్ఆచంట, భద్రం తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. మహేష్ బాబు పి దర్శకత్వం,యూవీ క్రియేషన్స్ నిర్మాణంలోలో రూపొందిన ఈ సినిమా థియేటర్లలో ప్రేక్షకులను మెప్పించింది. వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారం కానున్న ఈ సినిమాను మీరూ మిస్సవ కండి! వరల్డ్టెలివిజ న్ప్రీమియర్ను మరింత ఉత్సాహ పరిచేవి షయంఏమిటంటే, జీతెలుగులో సినిమాప్రసా రంసమయం లో, ఛానల్ ఒక ఆకర్షణీయ మైన పోటీనినిర్వ హిస్తోంది. సినిమాప్ర సారం అంతటా ప్రేక్షకులు ఐదుప్రశ్నలకుసమాధానం ఇవ్వాల్సిఉంటుంది. ఈకాంటెస్ట్లోపా ల్గొనేందుకు వీక్షకులుక్యూఆర్కోడ్ను స్కాన్చేయవచ్చు లేదా ఇచ్చిన నంబర్కుమిస్డ్కాల్ఇవ్వవచ్చు. ప్రతిప్రశ్నతరువాతలక్కీవిజేతలకుఅద్భుతమైనబహుమతులుఅందజేస్తారు. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఈ ఆదివారం సాయంత్రం 6గంటలకు జీ తెలుగులో మాత్రమే, తప్పక చూడండి!









సి ఎం జగన్ జన్మదిన వేడుకలు వెలంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ లు,కార్పొరేటర్లు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

–విజయవాడ,కలంకౌంటర్ :

# పేదలకు మంచి చేస్తుంటే ఎందుకీ కడుపు మంట

● సీఎం జగన్ మోహన్ రెడ్డి









**అల్లూరి జిల్లా,కలంకౌంటర్ :** విద్యార్థులకు మంచి చేస్తుంటే విష ప్రచారం చేస్తున్నారని, విద్యార్థులకు చెడు చేస్తున్నామంటూ తప్పుడు రాతలు రాశారంటూ ఎల్లో మీడియాపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. 'గిట్టని వాళ్లు జగన్ దుబారా చేస్తున్నాడంటూ మాట్లాడుతున్నారు. దేశంలో ఏ ప్రభుత్వం కూడా పేదలకు ఈ స్థాయిలో ఖర్చుచేయలేదు. ఖర్చు చేసే ప్రతీ రూపాయి భావితరాల కోసమే" అని సీఎం పేర్కొన్నారు.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ఎనిమిదో తరగతి విద్యార్థులకు వరుసగా రెండో ఏడాది కూడా రాష్ట్ర



ప్రభుత్వం ట్యాబ్స్ పంపిణీ చేపట్టింది. పేదింటి పిల్లలు అంతర్జాతీయ వేదికపై తమ సత్తాచాటాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం మే రకు రూ.620 కోట్ల వ్యయంతో బైజూస్ ప్రీలోడెడ్ కంటెంట్ గల 4,34,185 ట్యాబ్స్‌ను 9,424 పాఠశాలల్లోని విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయనుంది. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి నుంచి సీఎం జగన్ మోహన్ రెడ్డి గురువారం పంపిణీని ప్రారంభించారు.

# భక్తులకు అసౌకర్యం కలగకుండా గమ్యస్థానాలకు చేర్చవలసిన బాధ్యత బస్సు యజమానులదే - ఎం వి ఐ షేక్ మొహమ్మద్ రఫీ



**కందుకూరు,కలంకౌంటర్ :** శబరిమలకు వెళ్లే బస్సులకు పూర్తి ఫిట్నెస్ ఉండాలని కందుకూరు ఎం.వి.ఐ షేక్ మొహమ్మద్ రఫీ అన్నారు. శబరి మల కు వెళ్లే అయ్యప్ప మాల ధారణ స్వాముల సీజన్ కావడంతో కాం ట్రాక్ట్ క్యారేజీ వాహనముల యజమానులతో కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి కార్యాలయమునందు గురువారం సమా వేశము ఏర్పాటు చేయుట జరిగినది. ఈ సమావేశంలో కందుకూరు

● శబరిమలకు వెళ్లే బస్సులకు పూర్తి ఫిట్నెస్ ఉండాలి

మోటారు వాహనముల తనిఖీ అధికారి షేక్ మహమ్మద్ రఫీ మా ట్లాడుతూ కందుకూరు పరిధిలో 12 కాంట్రాక్టు క్యారేజీ బస్సులు ఉన్నా యని తెలుపుతూ, కాంట్రాక్టు క్యారేజీ వాహనముల యజమానులకు కొన్ని సూచనలు సలహాలుఅందజేశారు. వాహనము బయలుదేరుటకు ముందుగానే వాహనము యొక్క పూర్తి మెయింటెనెన్సు చూసుకోవ లెనని, వాహనంలో ప్రయాణించే వ్యక్తుల యొక్క పూర్తి వివరములు వాహనంలో ఉంచుకోవలెనని, అదేవిధంగా వాహనము యొక్క ధ్రువపత్రాలు అనగా ఫిట్నెస్, పర్మిట్, టాక్స్, ఇన్సూరెన్సు , పొల్యూషన్ ,డ్రైవింగ్ లైసెన్స్ చెల్లుబాటులో ఉండే విధముగా చూసుకోవలెనని తెలియజేయుట జరిగినది. ప్రతి ఒక్క వాహనములో తప్పనిసరిగా ఇద్దరు డ్రైవర్ లు ఉండవలెనని అదేవిధంగా శబరిమల సీజన్ కావు నా తీసుకోవలసిన తగు జాగ్రత్తలు, పలు సూచనలు చేయుట జరిగినది. శబరిమల భక్తులకు వారు వెళ్లి వచ్చు వరకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా వారిని సురక్షితముగా గమ్యస్థానములకు చేర్చాలని వారి పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలని తెలియజేయుట జరిగినది.

# ఘనంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం స్థానిక వైకాపా కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 51 వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాను గుంట మహీధర్ రెడ్డి పాల్గొని 51. కేజీల భారీ కేకును వేలాదిమంది వైకాపా కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య కట్ చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరా యంగా కృషి చేస్తున్నటువంటి ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన వందలాది సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, పేదల మోముల్లో చిరునవ్వులను పూ యిస్తున్న ఏకైక పాలనాదక్షుడు జగన్మోహన్ రెడ్డి ని మహీధర్ రెడ్డి ఉద్ఘాటించారు. పారదర్శకత, జవాబుదారీతనం, ముక్కుసూటి తనం ప్రస్ఫుటించేలా అద్వితీయమైనటువంటి పాలన అందిస్తున్న ముఖ్యమ ంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి , ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరు



పుకోవాలని ఆయన ఈ రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచని ఎమ్మెల్యే మాను గుంట మహీధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నాను.

# ఏలూరులో ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు.. ముఖ్యఅతిథిగా పాల్గొన్నహెూంమంత్రి తానేటి వనిత











**ఏలూరు,కలంకౌంటర్ :** ఏలూరులో జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళ కాళీ కృష్ణ శ్రీనివాస్ (నాని)తో కలిసి పలు సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఉచిత మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరాలను హెూంమంత్రి తానేటి వనిత ప్రారంభించారు. కామినేని హస్పటల్స్, రెడ్ క్రాస్ సొసైటీ, ఏలూరు వారి సౌజన్యముతో ఈ శిబిరాలను నిర్వహించారు. ECG, బ్లడ్ షుగర్, బి.పి. తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా హెూంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. గత నాలుగున్నర ఏళ్ళలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి కుల, మత, ప్రాంత, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమం పథకాలు అందించారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే దిశగా పాలన సాగించారన్నారు. ఈ వేదికపై రాజ్యాధికారం పొందిన మహిళలుగా ఇంతమంది మీ ముందు ఉండటానికి కారణం సీఎం జగన్ మోహన్ రెడ్డి అని తెలిపారు. రాజ్యాధికారం అంశంలోరాష్ట్రంలో మహిళలకు పెద్దపీట వేసిన ఏకైక నాయకుడు జగనన్న అని కొనియాడారు. 2019లో మహిళల ఆశీస్సులతో సీఎం జగన్ మోహన్ రెడ్డి ము–ఖ్యమంత్రిని చేశారని.. జగనన్న ఆ నమ్మకాన్ని నిలబెట్టుకున్నారన్నారు. ప్రతి ఒక్క కుటుంబం సీఎం జగన్ మోహన్ రెడ్డిని సొంత వ్యక్తిలా భావించారన్నారు. గత పాలకులు ఎప్పుడూ మహిళల సంక్షేమం, సాధికారిత కోసం కృషి చేయలేదని విమర్శించారు. ఇన్ని సంక్షేమ ఫలాలు మళ్ళీ పొందాలంటే రాష్ట్రానికి సీఎంగా మరలా సీఎం జగన్ మోహన్ రెడ్డి ఉండాలన్నారు. పేదల కోసం ఆలోచించే వై.ఎస్. జగన్ కు ప్రజల ఆశీస్సులు, దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని.. ఆయురారోగ్యాలతో చిరకాలం జీవించాలని హెూంమంత్రి తానేటి వనిత ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, , జడ్పీ సీఈవో కె.ఎస్.ఎస్. సుబ్బారావు, ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ నిపుణులు డాఎం కొడాలి రామ్ ప్రసేన్, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలో ఎమ్మెల్యే బుర్రా తో కలిసి పాల్గొన్న దేవకి






ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదిన వేడుకలు కనిగిరి వైఎస్ఆర్సిపి కార్యాలయంలో శాస నసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో కలిసి రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు, వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు పాల్గొని బుర్రా తో కలసి కేకు కట్ చేశారు. అనంతరం మొక్కను నాటారు. ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ దేశంలోనే సంక్షేమానికి వన్నెతెచ్చిన నాయకుడు ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి అని అన్నారు. అటువంటి నాయకుడుఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడు తూ చిన్న వయసులోనే ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టి పేద మధ్యతర గతి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుని, సంక్షేమ పాలనను సాగిస్తున్న రథసారథి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. రాబోవు ఎన్నికల్లో బుర్రా మధుసూదన్ యాదవ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపి ంచుకుని, మరలా ము ఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చూడాలని దేవకి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్, రంగనాయకుల రెడ్డి, ఎంపీపీ దొంతులూరు ప్రకాశం, పులి శాంతి, దేవకి సత్యవతి, మున్సిపల్ కౌన్సిలర్లు, వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**–రవికుమార్,9346935672**

# బిచ్చమెత్తుతూ నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** తమ న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలి డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ చేస్తున్న సమ్మె నిరసన కార్యక్రమాలు గురువారం పదో రోజుకు చేరుకున్నాయి. బంటుమిల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బంటుమిల్లి కృత్తివెన్ను మండలాలలోని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ వినూత్న ంగా చేపట్టిన నిరసనలో భాగంగా బంటుమిల్లి పట్టణంలో వివిధ కూడళ్ళలోనూ షాపుల వద్ద బిచ్చమెత్తుతూ నిరసన వ్యక్తం చేశారు .రాష్ట్ర ప్రభుత్వం మా సమస్యలను పెడచెవిన పె డుతోందని ఈ సందర్భంగా పలువురు అంగన్వాడీల ఆవేదన వ్యక్తం చేశారు .ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి తమ సమస్యలను పరిష్కరించాలని పలువురు అంగన్వాడీలు విజ్ఞప్తి చేశారు ఈ భిక్షాటన కార్యక్రమంలో బంటుమిల్లి కృత్తి వెన్నును మండలాల అంగన్వాడీలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మహిధర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన మురారిశెట్టి స్వామి



**కందుకూరు,కలంకౌంటర్ :** వైయస్సార్సీపి కమిటీ నియామకాల్లో కందుకూరు పెద్ద బజారుకు చెందిన మురారిశెట్టి సత్యనారాయణ అలియాస్ స్వామి ని నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి ప్రచార విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా శాసనసభ్యులు మహీధర్ రెడ్డి కి బాబా ప్రతిమను అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి మాట్లాడుతూ స్వామీ కి ప్రచార ప్రధాన కార్యదర్శి పదవి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తనకిచ్చిన పదవికి వన్నె తీసుకుని రావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. మురారి శెట్టి స్వామి మాట్లాడుతూ తనను ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే మహిధర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తనకి పదవి ఇచ్చినందుకు అంకితభావంతో పనిచేస్తానని, రాబోవు ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేస్తానని స్వామి అన్నారు. స్వామి వెంట జేసీఎస్ కన్వీనర్ ముప్పవరపు కిషోర్ ఉన్నారు.








**స్థానిక 21,25 డివిజన్ లలో జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమం లో పాల్గొన్న మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ లు శీలం భారతీ రాణి, మాడపాటి విజయలక్ష్మి,పార్టీ నగర కన్వీనర్ షేక్ సలార్ దాదా,కార్పొరేటర్లు పాల్గొన్నారు**

–మచిలీపట్నం,డిసెంబరు 21 (వార్తాప్రభ) :

# వైఎస్ఆర్సిపి కార్యాలయంలో సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు

**గుడివాడ,కలంకౌంటర్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి.కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే కొడాలి నాని, పార్టీ నేతలకు తినిపించారు.వేడుకల్లో భాగంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని కొడాలి నాని ప్రారంభించగా యువత, పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. తొలుత స్వర్గీయ వైయస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే నాని, పార్టీ నేతలు పూల మాలతో నివాళులర్పించారు. సీఎం జగన్ ఆరోగ్యంతో, ఐశ్వర్యంతో ఉంటూ రాష్ట్ర ప్రజలకు సేవలు అందిస్తూ ముఖ్యమంత్రిగా నిండు నూరేళ్లు కొనసాగాలనీ ఎమ్మెల్యే కొడాలి నాని ఆకాంక్షించారు. సీఎంగా జగన్ ప్రతి పుట్టినరోజును ప్రజల మధ్య చేసుకోవడం సంతోషకరమని,ఈ ఏడాది కూడా గిరిజన ప్రాంతంలో విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేయడం మంచి కార్యక్రమమని కొడాలి నాని కొనియాడారు.శిబిరంలో 50 మంది రక్తదానం చేశారు. జగన్ పుట్టినరోజు వేడుకల్లో గుడివాడ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, ఎంపీపీ పేయ్యల ఆదాం, వైసీపీ యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, రాష్ట్ర కార్యదర్శి అద్దేపల్లి పురుషోత్తం, పార్టీ సీనియర్ నాయకులు మండలి హనుమంతరావు, పాలేటి చంటి, గాదె రామలింగారెడ్డి, ఆంజనేయ ప్రసాద్, ఏలేటి విలియం జోషి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, వెంపల అప్పారావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు, ముస్లిం సంచార జాతుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సయ్యద్,లోయ రాజేష్, చుందూరి శేఖర్, మామిళ్ళ ఎలీషా, జ్యోతుల సత్యవేణి, వెంపటి సైమన్, మహిళ విభాగ అధ్యక్షు రాలు మాదాసు వెంకటలక్ష్మి , లీగల్ సెల్ నాయకులు కె మురళి, కొల్లిపర సాయి సుబ్రహ్మణ్యం, సాయన నాగబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్, గుత్తా నాని, అడపా పండు,యార్లగడ్డ సత్య భూషణ్ , గిరి బాబాయ్, ట్రేడ్ యూనియన్ నాయకులు తులిమిల్లి యషయ్య, వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మేకల సత్యనారాయణ,వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.



# జిల్లాలో కనీసం 85 శాతం పోలింగ్ లక్ష్యంగా ఓటర్లకు అవగాహన

- స్వీప్ పరిధిలో నియోజకవర్గాల్లో కార్యక్రమాలు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు




**విజయవాడ,కలంకౌంటర్ :** వచ్చే ఎన్నికల్లో ఎన్టీఆర్ జిల్లాలో కనీసం 85 శాతం పోలింగ్ నమోదు లక్ష్యంగా ఓటర్లకు అవగా హన కల్పించే కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. విజయవాడ, డీఆర్ఎం బంగ్లా సమీపంలోని టీటీడీ కళ్యాణ మండపం రోడ్డు వద్ద గురువారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కలెక్టర్ డిల్లీరావు నేతృత్వంలో సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కింద ఓటరు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పా టుచేసిన ర్యాలీని కలెక్టర్ డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, వాకర్స్ తదితరులతో కలిసి జెండి ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) 2011లో స్వీప్‌ను ప్రారంభించిందని.. దీంతో తర్వాత జరిగిన ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చాయ ని.. అందువల్ల ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఈసీ ఐ, రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి ముకేష్ కుమార్ మీనా మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2019లో జిల్లాలో నాలుగు నియోజకవర్గాల్లో సగటు పోలింగ్ శాతం 85 కాగా.. విజయవాడ పరిధిలోని మూడు నియోజక వర్గాల్లో 66 శాతంగా ఉందని.. అందువల్ల దీన్ని కూడా 85 శాతానికి చేర్చేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటు హక్కు ప్రాధాన్యాన్ని తెలియజేసి.. ఉదాసీనత వైఖరిని తొలగించి ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. ఈవీఎంతో ఓటు వేసే విధానంపైనా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక్ష సంక్షిప్త సవరణ–2024 కింద ఓటర్ల జాబితా ప్యూరిఫికేషన్ ప్రక్రియ దాదాపు పూ ర్తయిందని కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమం ద్వారా ఓటు నమోదు, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ఓటు మార్పు, ఈవీఎంతో ఓటు హక్కు వినియోగించుకోవడం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఓటుకు సంబంధించి బీఎల్‌వోల నుంచి సమాచారం పొందొచ్చుని.. అదే విధంగా ఓటర్ హెల్ప్‌లైన్, ఓటర్ సర్వీస్ పోర్టల్ వంటి ఆన్‌లైన్ వేదికల నుంచి కూడా సమాచారం తెలుసుకోవచ్చుని.. కమిషనర్ వివరించారు. కార్యక్రమంలో విజయవాడ అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) కేవీ సత్యవతి, కలెక్టరేట్, వీఎంసీ అధికారులు, సిబ్బంది, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలు

- అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు
- పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి







**అమరావతి,కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో కన్నులపండుగగా జరిగాయి. ఈ సందర్భంగా భారీ కేక్ ను పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి కట్ చేశారు. మంత్రి మేరుగ నాగార్జున, శాసనమండలిలో ప్రభుత్వ విప్ లేళ్లఅప్పిరెడ్డి, నందిగమ్ సురేష్ శాసనమండలి సభ్యులు పోతుల సునీత, కల్పలతారెడ్డి, శాసనసభ్యులు తిప్పేస్వామి, తెలుగు అకాడమి ఛైర్ పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి పలువురు పార్టీ నేతలు, కార్పోరేషన్ల చైర్మన్లు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కోట్లాది మంది హృదయాల్లో దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి శాశ్వత స్థానం సంపాదించుకున్నారు. పేద వర్గాలు,బడుగు,బలహీన వర్గాల ప్రజలు వారి కాళ్ళపై వాళ్లు నిలబడే విధంగా ప్రజల జీవితాల్లో పూర్తి మార్పు తీసుకుని రావటం అంత తేలిక కాదు. దీన్ని నిజం చేసి చూపించిన వ్యక్తులు అప్పుడు వైయస్ రాజశేఖర రెడ్డి అయితే నేడు ఆయన కుమారుడు వైయస్ జగన్ కే సాధ్యం అయిందన్నారు. తండ్రిని మించిన తనయుడిగా వైయస్ జగన్ ఎదగటం ఆయనపై నమ్మకం పెంచుకున్న ప్రజలందరికి గర్వ కారణం. వైయస్ఆర్ కన్న కలలను నిజం చేస్తున్న వ్యక్తి జగన్ అని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. గతంలో రాజకీయపార్టీలు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలను ఓటుబ్యాంక్ గా చూసేవి కాని వైయస్సార్ సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం సామాజిక న్యాయం అమలు చేసిన ఘనత వైయస్ జగన్‌దేనన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చి పేదల జీవితాల్లో వెలుగు తెచ్చిన నేత వైయస్ జగన్ అని పేర్కొన్నారు.

**ప్రజలకు నేరుగా దాదాపు మూడు లక్షల కోట్లు :** ప్రభుత్వ జోక్యం లేకుండా స్వేచ్ఛగా బతికగలిగే అవకాశం ఈ రాష్ట్రంలోనే కనిపిస్తుందని సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. ప్రజలకు ఏం చేయనవసరం లేదు. చేసినట్లు నటిస్తే చాలని భావించే వ్యక్తి చంద్రబాబు మీడియాను అడ్డం పెట్టుకుని ఏదో చేసినట్లు ప్రజలకు భ్రమ కల్పించవచ్చని చంద్రబాబు భావిస్తారు. ఉన్న డబ్బులు కాంట్రాక్టర్లకు దోచి పెట్టి దానిలో నుంచి తన వాటా తీసుకోవచ్చన్నది చంద్రబాబు వైఖరి. వైయస్ జగన్ కు ఇవి చేతకావని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో పేదరికం 11 నుంచి 5 శాతానికి తగ్గించటంలో పేదల పట్ల ముఖ్యమంత్రి వైయస్ జగన్ కు ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుంది. కోవిడ్ లాంటి మహమ్మారి వచ్చినా వనరులను పేదలకు పంచి పెట్టడం వల్లే రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ నిలబడిందన్నారు. దాదాపు మూడు లక్షల కోట్లు నేరుగా డీబీటీ రూపంలో ప్రజలకు అందించారని పేర్కొన్నారు.

**అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు :** అవినీతికి తావులేకుండా, అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ సంక్షేమ పథకాలు జగన్ ప్రభుత్వం అందించిందని సజ్జల తెలియచేసారు.ప్రతి గ్రామంలోనూ సచివాలయాలు, రైత–ుభరోసా కేంద్రాలు, ఆస్పత్రులు ఇలా అన్నీ అందుబాటులోకి తెచ్చారు. అన్నీ కళ్ళదుట కనిపిస్తున్నాయని తెలిపారు. టిడిపి హయాంలోలాగా జన్మభూమి కమిటిల వేధింపులు లేవు అని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. వైయస్ జగన్ పాలనలోనే ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభిస్తున్నాయని అన్నారు. ఎన్నికలు రానున్న తరణంలో మారీచ శక్తులు కలిసి వస్తున్నాయి. ప్రజలకు చంద్రబాబు చేసింది మోసమే. ఇంటికి వెళ్లి మరీ పవన్ కళ్యాణ్ ను బలవంతంగా తీసుకుని వచ్చారు. వైయస్ జగన్ ను గద్దె దించటం పవన్ కళ్యాణ్ ఏకైక లక్ష్యం. ప్రజల కళ్లకు గంతలు కట్టాలని చూస్తున్నారు.. అందరూ అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలకు, ప్రజలకు ఆయన పిలుపు ఇచ్చారు. పేదల జీవితాల్లో మార్పు కోసం చేస్తున్న యజ్ఞం కొనసాగాలంటే మళ్లీ జగన్ ప్రభుత్వం రావాలన్నారు.

**జగన్ పరిపాలన మరింతకాలం సాగాలి :** మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ పరిపాలన తీరు ప్రజలందరి ప్రశంసలు పొందుతోందన్నారు. రాష్ట్రంలో చేపట్టిన కార్యక్రమాలను, పథకాలను పలువురు ఇతర రాష్ట్రాల నేతలు వారి రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని, సంక్షేమ కార్యక్రమాల వల్ల ప్రతి కుటుంబం లబ్ధి పొందిందన్నారు. వైయస్ జగన్ పరిపాలన మరింతకాలం సాగాలని ప్రజలంతా ముక్తకంఠంతో కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధులు నారమల్లి పద్మజ,నారాయణమూర్తి, రవి చంద్రారెడ్డి, కాకుమాను రాజశేఖర్,ప్రభుత్వ సలహాదారులు జూపూడి ప్రభాకరరావు, చల్లా మధుసుధన్ రెడ్డి, ఉత్తర అమెరికాలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి పండుగాయల రత్నాకర్,ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ లు కనకరావు మాదిగ, అమ్మాజీ, పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర రెడ్డి, జేసిటటటఎస్ జోన్ కన్వీనర్ పుత్తాప్రతాపరెడ్డి, పార్టీ విద్యార్ధి విభాగం అధ్యక్షుడు పానుగంటి చైతన్య, దివ్యాంగుల విభాగం ఛైర్మన్ బందెల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# టి జీ వెంకటేష్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు



**హైదరాబాద్,కలంకౌంటర్ :** హైదరాబాద్ లో మాజీ రాజ్యసభ సభ్యులు టి జీ వెంకటేష్ ను ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసిన దృశ్యం.

జననేతకు జన్మదిన శుభాకాంక్షలు
మాజీ మంత్రివర్యులు...
మచిలీపట్నం శాసన సభ్యులు ...
గౌ॥ శ్రీ పేర్ని వెంకట్రామయ్య (నాని) గారికి
జన్మదిన శుభాకాంక్షలు
బత్తిన శ్రీనివాసరావు (వాసు)
మాజీ కౌన్సిలర్, 1వ వార్డు,
మచిలీపట్నం

# గవర్నర్ ని కలిసిన దేవాదాయ శాఖ ప్రభుత్వ సలహాదారులు జ్వాలాపురం శ్రీకాంత్



**విజయవాడ,కలంకౌంటర్ :** బుధవారం విజయవాడలోని రాజ్ భవన్ లో గవర్నర్ ని జ్వాలాపురం శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రాచీన ఆలయ సంస్కృతి పరిరక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న కృషికి తమవంతు సహకారాన్ని అందించాలని రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ని దేవదాయ శాఖ ప్రభుత్వ సలహాదారులు జ్వాలాపురం శ్రీకాంత్ కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున పురాతన ఆలయాల పునర్నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను శ్రీకాంత్ గవర్నర్ కి వివరించారు. చారిత్రక ఆలయాలను సంరక్షించడం ద్వారా భావితరాలకు హైందవ ధర్మ సంస్కృతిని అందించే అవకాశం ఉంటుందని, ఈ విషయంలో కేంద్రం నుంచి అందవలసిన నిధుల సహాయంతో పాటూ, పురావస్తు శాఖ అనుమతుల ద్వారా పురాతన ఆలయాలను మరమ్మత్తులు చేసేందుకు గవర్నర్ తమవంతు సహకారం అందించాలని జ్వాలాపురం శ్రీకాంత్ విన్నవించారు. ముఖ్యంగా ద్రాక్షారామం, గుడిమల్లం వంటి రాష్ట్రంలోని పలు ఆలయాల పునరుద్ధరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్ధనపై పురావస్తు శాఖ అనుమతులు లభించాల్సి ఉందని, ఈ విషయంలో గవర్నర్ వారి ప్రమేయం ఉంటే త్వరగా ఫలితం ఉంటుందని శ్రీకాంత్ కోరారు.

## నారా బ్రహ్మాణి జన్మదినోత్సవ వేడుకలు



**మంగళగిరి, కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సతీమణి నారా బ్రహ్మణి జన్మదినోత్సవం సందర్భంగా గురువారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ మంత్రి కె.ఎస్ జవహార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో తెలుగుదేశం పార్టి జాతీయ కార్యాలయ రిసెప్షన్ కమిటీ ఇన్‌ఛార్జ హాజి షేక్ హసన్ బాష, సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టి ప్రచార కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పాల్గొని కేక్ కట్ చేసి నారా బ్రహ్మణి కి శు బాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టి బీసీ సెల్ ఉపాధ్యక్షులు కె. పార్ధసారధి, అమవరావతి దళిత జేఎసి నాయకులు పులి చిన్న, తెలుగుదేశం యువనాయకులు వల్లూరి కిరణ్ నేతలు పేరయ్య, వర్ల వికాస్, పుట్టపర్తి నాగరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొని నారా బ్రహ్మణి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## చెకుముకి టాలెంట్ పరీక్షల్లో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న ఆక్స్ఫర్డ్ విద్యార్థులు




**కందుకూరు, కలంకౌంటర్ :** కందుకూరు మండల స్థాయిలో గురువారం జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్ పరీక్షలలో కందుకూరు బి. ఆర్ ఆక్స్ ఫర్డ్ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు 1.ఎల్ .శ్రుతి (10వ తరగతి), 2.డి .రక్షణ (9వ తరగతి) , 3. కే .సాయి సాహిత్య (8వ తరగతి) లు ప్రథమ స్థానాన్ని కైవశం చేసుకుని జిల్లా స్థాయి కి ఎంపికయ్యారని విద్యాసంస్థ ల చైర్మన్ ఉన్నం భాస్కర రావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించిన కరస్పాండెంట్ బి .వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ జి .బాల భాస్కరరావు,బి .నరేంద్ర బాబు, డీన్-రామారావు, ప్రిన్సిపాల్స్ - మల్లికార్జున,నజీర్.

జననేతకు జన్మదిన శుభాకాంక్షలు
మాజీ మంత్రివర్యులు...
మచిలీపట్నం శాసన సభ్యులు ...
గౌ॥ శ్రీ పేర్ని వెంకట్రామయ్య (నాని) గారికి
జన్మదిన శుభాకాంక్షలు
కోట జగన్మోహన్ రావు సన్స్
బంగారం, వెండి వ్యాపారం
మచిలీపట్నం

## ఏపీలో విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ

- 9 వేలకు పైగా స్కూళ్లలో 4.34 లక్షల ట్యాబ్ లు
- చింతపల్లిలో ట్యాబ్ ల పంపిణీని ప్రారంభించిన సీఎం జగన్
- రెండేళ్లలో విద్యార్థులు, టీచర్లకు మొత్తం 9.53 లక్షల ట్యాబ్ లు





**అమరావతి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీని సీఎం జగన్ ప్రారంభించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో జగన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వరుసగా రెండో ఏడాది కూడా విద్యార్థులకు ప్రభుత్వం ట్యాబ్ లను అందజేస్తోంది. అంతర్జాతీయ వేదికలపై ఏపీ విద్యార్థులు ప్రతిభ కనబర్చాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రారంభించినట్లు సీఎం జగన్ చెప్పారు. ఈ ఏడాది రూ.620 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని 9,424 పాఠశాలల్లోని విద్యార్థులకు 4,34,185 ట్యాబ్ లను అందించనున్నట్లు తెలిపారు. ఈ ట్యాబ్ లలో రూ.15,500 విలువైన బైజూస్ కంటెంట్ ను ప్రిలోడెడ్ గా ఇస్తున్నామని, ట్యాబ్ ధర రూ.17,500 తో కలిపి ప్రతీ విద్యార్థికి రూ.33 వేల మేర లబ్ది కలుగుతుందని చెప్పారు. తాజాగా అందజేస్తున్న ట్యాబ్ లతో కలిపి రెండేళ్లలో 9,52,925 ట్యాబ్ లు (విద్యార్థులు, టీచర్లకు కలిపి) పంపిణీ చేశామని ప్రభుత్వం వెల్లడించింది. వీటి విలువ రూ.1,305.74 కోట్లు అని అధికారులు చెప్పారు. విద్యార్థులకు అందించిన ట్యాబ్ లలో ఇంటర్మీడియెట్ కంటెంట్ ను కూడా అప్ లోడ్ చేసేలా మార్పులు చేశామన్నారు. ఇందుకోసం ట్యాబ్ స్టోరేజ్ సామర్థ్యాన్ని 256 జీబీకి పెంచినట్లు తెలిపారు. ఈ ట్యాబ్ లను దుర్వినియోగం చేయకుండా ఈసారి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. అవాంఛనీయ సైట్లు, యాప్స్ ను నిరోధించే ప్రత్యేక సాఫ్ట్ వేర్ ను ఇన్ బిల్ట్ గా పొందుపరిచామని చెప్పారు. ప్రత్యేకంగా మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి విద్యార్థుల యాక్టివిటీపై నిఘా పెడుతున్నామని మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు.


జన్మదిన శుభాకాంక్షలు
బందరు పోర్టు...
ఫిషింగ్ హార్బర్...
మెడికల్ కాలేజ్ సాధించి...
నియోజకవర్గాన్ని అభివృద్ధి
పథంలో నడిపిస్తున్న
గౌరవ శాసనసభ్యులు
శ్రీ పేర్ని వెంకట్రామయ్య (నాని) గారికి...
మరియు పేర్ని నాని అభిమాని,
మా మిత్రుడు పీపుల్స్ బిల్డర్
శ్రీరామ పవన్ ధీర్ గారికి..
జన్మదిన శుభాకాంక్షలు
పవన్ ధీర్ ఆర్మీ
మచిలీపట్నం

జననేతకు జన్మదిన శుభాకాంక్షలు
ప్రజానేత... మాజీ మంత్రివర్యులు...
మచిలీపట్నం శాసన సభ్యులు ...
గౌ॥ శ్రీ పేర్ని వెంకట్రామయ్య (నాని) గారికి
జన్మదిన శుభాకాంక్షలు
అంబటి రామకృష్ణ
అంబటి రఘు
బిల్డర్స్, మచిలీపట్నం

జననేతకు జన్మదిన శుభాకాంక్షలు
మాజీ మంత్రివర్యులు...
మచిలీపట్నం శాసన సభ్యులు ...
గౌ॥ శ్రీ పేర్ని వెంకట్రామయ్య (నాని) గారికి
జన్మదిన శుభాకాంక్షలు
Shri Vani Sweets
Machilipatnam
శ్రీ వాణి స్వీట్స్
పోర్ట్‌రోడ్ | బలరామునిపేట, మచిలీపట్నం.

జననేతకు జన్మదిన శుభాకాంక్షలు
ప్రజానేత... మాజీ మంత్రివర్యులు...
మచిలీపట్నం శాసన సభ్యులు ...
గౌ॥ శ్రీ పేర్ని వెంకట్రామయ్య (నాని) గారికి
జన్మదిన శుభాకాంక్షలు
లంకే వెంకటేశ్వరరావు (LVR)
వైసీపీ నాయకులు, మచిలీపట్నం














Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com